

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 261 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 1-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు




**హైదరాబాద్, జూన్ 30 (వన్‌నేషన్):** తెలంగాణలో రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. తొలి విడతలో రెండు ఎకరాల లోపు భూమి కలిగిన 41.37 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,482 కోట్లను నేరుగా జమ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. 30 నెలల ప్రజాపాలనలో రైతు తలెత్తుకునేలా పాలన అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయం దండగ కాదని, పండుగగా భావించే పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడే సమయానికి రాష్ట్ర అప్పు రూ.69 వేల కోట్లు ఉండగా, 2023 నాటికి అది రూ.8.11 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. గత పదేళ్లలో దాదాపు రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అప్పులు, తప్పుల భారం ఇప్పుడు తమ ప్రభుత్వం భరిస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. 'బకాయిలు పెట్టింది బకాసురుడు... కట్టే పాపం మాకా?' అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో జీతాలు చెల్లించే పరిస్థితి నెలకొందని, ధనిక రాష్ట్రాన్ని ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకెళ్లారని విమర్శించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు తెలంగాణ పరువు తీశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రజాపాలనలో ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా పథకం కింద రూ.36 వేల కోట్లు రైతులకు అందించినట్లు సీఎం వెల్లడించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ నిలిపివేస్తారనే దుష్ప్రచారం చేశారని, కానీ 2004లో రైతులకు ఉచిత విద్యుత్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రైతుల కోసం ప్రతి నెల సుమారు రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు, రైతు బీమా కోసం రూ.4 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం రూ.80 వేల కోట్లు వ్యయం చేసినట్లు సీఎం రేవంత్ వివరించారు.

















శ్రీధర్
ఫోటోగ్రాఫర్

# సర్‌ని అడ్డం పెట్టుకుని తెలంగాణలో గెలవలేరు

## సంఘీశెట్టి జగదీశ్వరరావు ఉపాధ్యక్షులు టిపిసిసి, ముఖాముఖి ప్రోగ్రామ్ ఇంచార్జ్



**హైదరాబాద్, జూన్ 30 (వన్‌నేషన్):** నితిన్ నబీన్ తెలంగాణ కి వచ్చేపుడు తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఎంత నిధులు కేటాయిస్తుంది. రాష్టం నుండి GST రూపంలో కేంద్రానికి నిధులు ఎంత వస్తున్నాయి తెలుసుకుంటే బావుండేదని టిపిసిసి, ఉపాధ్యక్షులు సంఘీశెట్టి జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేద్రం ఇచ్చిన హామీలు సంగతి ఏంటి..!

బీజేపీ ఎన్నికల ముందు నల్లధనం దేశానికి తెస్తా అన్నారు , పెట్రోల్ ధరలు తగించాం అన్నారు. 10 ఏళ్ల అధికారం లో ఉన్నపుడు కాళేశ్వరం లో అవినీతి జరిగింది అన్నారు. మరి ఎందుకు కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సిబిఐ విచారణకి సిఎం కేంద్రానికి లేఖ రాశారు, ఎందుకు కేంద్రం విచారణ జరపలేదు. ఇతర రాష్ట్రాల లాగా ా×= ని అడ్డం పెట్టుకుని తెలంగాణ లో గెలవలేరు. బిజెపి ఆటలు తెలంగాణ లో సాగవు తెలంగాణ ఉద్యమాల గడ్డ అన్నది గుర్తించాయాలన్నారు. తెలంగాణ విభజన హామీలు నెరవేర్చని మీరు తెలంగాణ పై మాట్లాడే అర్హత లేదు. నరేంద్ర మోడీ సబ్కా సాత్ , సబ్కా వికాస్, సబ్కా ప్రయస్ ప్రజలకు ఇచ్చిన నినాదం ఇప్పుడు సబ్కా ప్రయాస్, ఆ దాని అంబానీ కే సాత్, ఆర్ఎస్ఎస్ బిజెపి కా వికాస్ తో ముందుకు సాగుతున్నారు. నితిన్ నవీన్ గారు బిజెపి జాతీయ అధ్యక్షులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి గారు తెలంగాణలో పిచ్చి పేలాపనలు చేసేటప్పుడు. తెలంగాణ విభజన హామీలు ఎన్ని నెరవేర్చినారో చెప్తే బాగుంటుంది గురుగింజ కింద ఏముందో తెలియదు అనే చందంగా బిజెపి వాళ్ళ ప్రవర్తన ఉందని తెలియజేస్తున్నారు. నితిన్ నవీన్ బిజెపి ఉల్లంఘించిన హామీలపురం మాట్లాడితే బాగుండేది , 60 ఏళ్లు దాటిన సన్న చిన్న కారు రైతుల నిలపించిన, ప్రతి సామాన్య గృహానికి ఉచితంగా ఫ్రీ విద్యుత్ ఇస్తామన్నారు, 6000 కిసాన్ సన్మానిది పెంచుతామన్నారు , 12 ఏళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వని దుస్థితి మీది కాదా నవీన్ గారు అని ప్రశ్నించారు. పెట్రోల్ 50 రూపాయలకు ఇస్తామన్నారు పెట్రోల్

4లో

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని




అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# దివ్యాంగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చిన్నారెడ్డికి వినతి సమర్పించిన డాక్టర్ ఎన్ అశోక్

**హైదరాబాద్, జూన్ 30 (వన్‌నేషన్):** దివ్యాంగులకు ఉపాధి. ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ప్రజాపాలన అధిపతి జి చిన్నారెడ్డికి వినతి సమర్పించిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్. హైదరా బాదులో బేగంపేట ప్రజా పాలన అధిపతి చిన్నారెడ్డిని కలసి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అంశాలపై దివ్యాంగుల విశ్వవిద్యాలయాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ అశోక్ పలు అంశాలపై ఒక గంట సమయం వివిధ విషయాలపై చర్చించడం జరిగింది ఇట్టి విషయాలపై చిన్నారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగులకు విద్యా ఉద్యోగం ఉపాధి కల్పించుటకు ముఖ్యమంత్రితో చర్చిస్తానని అదేవిధంగా దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేసి రాష్ట్రంలో



దివ్యాంగుల అభ్యుదయ నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిత్తలూరు వేణు గౌడ్. మండల సైదులు యాదవ్ . భువనేశ్వర్. విశ్వవిద్యాలయాల రాష్ట్ర అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ. అరుణ ఇందిర. సమీరా సమీనా బేగం. తదితరులు పాల్గొన్నారు

## బలమైన వృద్ధిని నమోదు చేసిన
# భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీలు

**మహబూబ్ నగర్, జూన్ 30 (వన్‌నేషన్):** నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్) నుంచి వచ్చిన బీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ లలిత నటరాజ్ మాట్లాడుతూ జూన్ 2025 నుండి మే 2026 వరకు ఈ యాప్‌లో జరిగిన లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగిందని, యాప్‌లో నెలవారీ లావాదేవీల సంఖ్య జూన్ 2025లో 7.964 కోట్ల (79.64 మిలియన్లు) నుండి మే 2026 నాటికి 24.4 కోట్ల (244 మిలియన్లు) లావాదేవీలకు పెరిగిందన్నారు. మే 2026లో ఈ వేదిక ద్వారా మొత్తం రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపుల కోసం డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు.

తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ వృద్ధి దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోంద న్నారు. జూన్ 2025 నుండి మే 2026 వరకు లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. మే 2026లో రాష్ట్రంలో ఈ వేదికపై జరిగిన వ్యాపారుల (మర్చంట్) లావాదేవీలలో కిరాణా సరుకుల విభాగం 23.9 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఫుడ్ అవుట్‌లెట్లు 18.1 శాతం మరియు క్విక్ కామర్స్ 11.6 శాతం వాటా సాధించాయన్నారు. ఇతర ముఖ్యమైన విభాగాల్లో డెయిరీ మరియు బేకరీలు (3.2శాతం), ఇంధన కేంద్రాలు (2.8 శాతం ), ఈ-కామర్స్ (2.2 శాతం ), మరియు ప్రభుత్వ సేవలు (2.0 శాతం) ఉన్నాయని, ఇవి రోజువారీ ఖర్చుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యం మరింత పెరుగుతున్నదాన్ని సూచిస్తున్నాయన్నారు. అలాగే, రాష్ట్రంలో యూపీఐ లైట్ మరియు రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ వంటి



వినూత్న చెల్లింపు సౌకర్యాల వినియోగం కూడా పెరుగుతోందని, ఇది వినియోగదారులు మరింత సులభమైన, నిరంతరాయమైన మరియు క్రెడిట్ ఆధారిత చెల్లింపు ఎంపికలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తోందన్నారు.

తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ సాధించిన బలమైన వృద్ధి, డిజిటల్ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో మరింతగా భాగమవుతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ముఖ్యంగా, కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్‌లెట్లు మరియు క్విక్ కామర్స్ వంటి విభాగాల్లో జరుగుతున్న లావాదేవీలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా ఉండటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది సాధారణ రోజువారీ ఖర్చుల కోసం డిజిటల్ చెల్లింపుల వైపు వినియోగదారులు మరింతగా మొగ్గు చూపుతున్నారని సూచిస్తోంది. వినియోగదారులు మరింత సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాలను స్వీకరిస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరికీ సులభమైన, నిరంతరాయమైన మరియు అందుబాటులో ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై మేము దృష్టి సారిస్తున్నాము" అని తెలిపారు.

# పాల సంఘం చైర్మన్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూన్ 30 (వన్ నేషన్):** ఈరోజు రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన నీల చెన్నకేశవులను అన్ని పార్టీల నాయకులు కలిసి దుబ్బాక పాల సంఘం చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను బిఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు,నాయకులు ఆవుల శ్రీధర్, గుండాల శేఖర్, సింగారపు రమేష్,వరికుప్పల పెద్ద మైసయ్య,శాంతి కుమార్, యాదగిరి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువత కలలు సాకారం చేస్తున్న " వాసంశెట్టి "



**- జాబ్ మేళాల్లో సత్యం వాసంశెట్టి పౌండేషన్ సరికొత్త రికార్డు - యువత ఆశాకిరణం మంత్రి సుభాష్ - నిరుద్యోగుల జీవితాల్లో జాబ్ ల వెలుగులు - నేనెంతో చదివాను, కలలు కన్నాను, - రేపటి కోసం ఈ రోజు పోరాడాను - కానీ, ఈ రోజు చేతిలో ఖాళీ కాగితం, భవిష్యత్తు తెలియని గమ్యం. - చుట్టూ ఉన్నవారు అడుగుతారు, - "ఏం చేస్తున్నావు?" అని ప్రశ్నిస్తారు. - "చదువుకున్నాను" అనడానికి సిగ్గు, - చేసే పని లేదు, బ్రతుకంతా అప్పు.**

ఇది ఒకప్పటి నిరుద్యోగుల ఆవేదన. కాని వారి కన్నీళ్ళను తుడుస్తూ నేటి సమాజంలో తలఎత్తుకుని తిరిగేలా చేస్తున్నది సత్యం వాసంశెట్టి ఫౌండేషన్. కోనసీమ జిల్లా రామ చంద్రపురానికి చెందిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఇప్పటివరకు 45 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది. ఇన్ని జాబ్ మేళాలు నిర్వహించి రాష్ట్రంలోనే సత్యం వాసంశెట్టి పౌండేషన్ సరికొత్త రికార్డును నెలకొల్పింది. నిరాశ,నిస్ప్రహలో ఉన్న నిరుద్యోగ యువతకు చేదోడుగా నిలుస్తున్నారు రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ఒక అద్భుతమైన అవకాశాన్ని తీసుకువచ్చింది. చదువుకున్న ప్రతిభావంతులకు వారి సొంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. కష్టపడి చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం వస్తే.. ఆ కుటుంబంలో వెల్లివిరిసే ఆనందానికి అవధులు ఉండవు. గత రెండేళ్ళుగా 45జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మంది నిరుద్యోగుల కుటుంబాల్లో పౌండేషన్ వెలుగులు నింపింది. అర్హత కలిగిన అభ్యర్థులకు అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు చేయడం దీనిలోని అతిపెద్ద ఆకర్షణ. ఎంతోకాలంగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న వారికి ఇదొక సువర్ణావకాశమనే చెప్పాలి. మా బ్రతుకింతే ఇకఉద్యోగం రాదని నిరాశతో కొట్టు మిట్టాడుతున్న యువత కు పౌండేషన్ ద్వారా తండ్రి తనయులు వాసంశెట్టి సత్యం, మంత్రి వాసంశెట్టి సుభాష్ బాసటగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడ జరగనన్ని జాబ్ మేళాలు ఒక్క రామచంద్రపురం నియోజకవర్గంలోనే నిర్వహించడం ఒక సరికొత్త రికార్డు. దేశనలుమూలల నుంచి వందలాది కంపెనీలను జాబ్ మేళాలో భాగస్వాములను చేసిన ఘనత సత్యం వాసంశెట్టి పౌండేషన్ కే దక్కుతుంది. కోనసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఈ పౌండేషన్ ఒక అద్భుతమైన అవకాశాన్ని తీసుకువచ్చింది. చదువుకున్న ప్రతిభావంతులకు వారి సొంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. నెలకొకసారి జరుగుతున్న జాబ్ మేళాలతో తమకు ఉద్యోగావకాశాలు తప్పక లభిస్తాయనే నమ్మకం నిరుద్యోగుల్లో కలిగింది. ఉన్నత చదువులు చదివిన ఎంతో మంది యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారు.కొంతమంది మాత్రమే ఉద్యోగాలు సాధిస్తున్నారు.మిగిలినవారు నిరాశ చెందకుండా చూస్తూ చేయూతనిస్తూ వివిధ రంగాల్లో ఉపాధి పొందేలా ఉచిత శిక్షణ కూడ ఇస్తున్నారు. కేవలం ఉద్యోగం కోసమే ఎదురుచూడకుండా చేతి వృత్తులపై శిక్షణ ఇస్తూ నిరుద్యోగులప్రోత్సహిస్తున్న తీరు అమోఘం. యువతులకు కుట్టుమిషన్, బ్యూటీషియన్,మగ్గం,బ్యాగుల తయారీ, యువకులకు చరవాణులు, ద్విచక్రవాహనాల రిపేరింగ్,ఫోటోగ్రఫీ,కంప్యూటర్,తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందేవారికి ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. యువత ఖాళీగా ఉండకుండా ఇలాంటి శిక్షణలను సద్వినియోగం చేసుకుంటున్నారు.కొంతమంది స్వయం ఉపాధి పొందుతున్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. ఉపాధి శిక్షణ తమ జీవనోపాధికి ఉపయోగపడుతున్నదని,మా కల నెరవేరిందనే సంతోషం పలువురు నిరుద్యోగుల్లో కనిపించింది. యువత తమ కలల కొలువును సాధించుకోవడానికి ఇది ఒక చక్కన వేదికగా సత్యం వాసంశెట్టి పౌండేషన్ నిలిచింది.సత్యం వాసంశెట్టి పౌండేషన్ అంటేనే నిరుద్యోగులకు ఒక భరోసా, ధైర్యం. నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్ప్రహలతో పెడ మార్గాలు పట్టకుండా వారికి చేదోడుగా ఉండాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంకల్పించారు. తన కోనసీమ జిల్లాలో ప్రతి నిరుద్యోగి తన కాళ్ళ మీద తాను ఆధారపడే విధంగా చేయాలనే తపన తో తన తండ్రి పేరిట సత్యం వాసంశెట్టి పౌండేషన్ నెలకొల్పి జాబ్ మేళాలకు శ్రీకారం చుట్టారు. దేశంలోని అనేక ప్రముఖ కంపెనీల అధి పతులతో మంత్రి సుభాష్ నేరుగా మాట్లాడి వారిని రామచంద్రపురానికి తీసుకు రావడంలో కృతకృత్యులయ్యారు. అంతేకాదు నిరుద్యోగ యువతకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశాకిరణంగా నిలిచారు. మొదటి సారిగా జాబ్ మేళా నిర్వహించినప్పుడు హేళన చేసినవారు ఉన్నారు. పేరుకే జాబ్ మేళా కాని ఉన్నోడికే అవకాశాలు వస్తాయి కానీ పేదంటివారికి ఛాన్సు రాదని చాలామంది భావించారు. ఇవి ఆషామాషి జాబ్ మేళాలు కాదని రుజువు చేసి విమర్శకుల నోళ్ళు మూయించారు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అయితే వారి అంచనాలను తల్లక్రిందులు చేస్తూ అర్హత ఉంటే ఉద్యోగం వస్తుందనే నమ్మకాన్ని మొదటి జాబ్ మేళాతో రుజువు చేశారు. అంతే జిల్లాలోని నిరుద్యోగ యువతకు సత్యం వాసంశెట్టి పౌండేషన్ అంటే ఒక నమ్మకం కలిగింది. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏదైనా చెప్పారంటే ఆచరణలో చేసి చూపిస్తారనే ఆత్మవిశ్వాసం నిరుద్యోగ యువతలో ఏర్పడింది. ఒకే వేదికపై అనేక బహుళజాతి, ప్రైవేట్ సంస్థలను కలవడం, నేరుగా ఇంటర్వ్యూలు జరపడం వల్ల నిరుద్యోగుల్లో భయం తొలగిపోయి, భవిష్యత్తుపై నమ్మకం పెరగిందనే చెప్పాలి.

వరుసగా45 సార్లు జరిగిన జాబ్ మేళా ఇంటర్వ్యూలకు హాజరవడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ మెరుగై అభ్యర్థులు నైపుణ్యం సాధించగలిగారు. నిరుద్యోగంతో పోరాడుతున్న యువత అవసరాలకు స్పందించడంలో సత్యం వాసంశెట్టి పౌండేషన్ అమూల్యమైన పాత్ర పోషిస్తున్నది. యువతకు మానసిక మద్దతు అందించడం నుండి ఇంటర్వ్యూలకు సిద్ధం కావడానికి వారికి సహాయం చేయడం వరకు, ఈ క్లిష్ట పరిస్థితిలో తమ కాళ్లపై తాము నిలబడటానికి ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతున్నది. రాష్ట్రంలోమరెక్కడ జరగని విధంగా రెండేళ్ళలో 45 జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన సత్యం వాసంశెట్టి పౌండేషన్ కృషి అభినందనీయం.

ఎ.కొండబాబు, 9494408878

## పదవీ విరమణ పొందిన 43 మంది
# పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు



### - రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేత



హైదరాబాద్, జూన్ 30 (వన్‌నేషన్): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలందించి, వయోపరిమితి కారణంగా ఈరోజు (30.06.2026) పదవీ విరమణ పొందుతున్న 43 మంది పోలీస్ అధికారుల గౌరవార్థం మంగళవారం నాడు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనర్, ఐపిఎస్ గారి తరపున అడిషినల్ సిపి (లా ఆండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపిఎస్ గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అధికారులను సత్కరించారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులను శాలువా లతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పోలీస్ శాఖకు సుమారు 42 సంవత్సరాల పాటు వారు అందించిన అంకితభావ సేవలను కొనియాడారు. సైకిళ్లపై పెట్రోలింగ్ చేసిన నాటి నుండి నేడు ఇన్నోవా కార్లలో పెట్రోలింగ్ చేసే స్థాయి వరకు పోలీస్ శాఖ ప్రస్థానాన్ని చూసిన ఈ అధికారుల కష్టమే తెలంగాణ పోలీసు శాఖకు దేశంలోనే సాటిలేని గుర్తింపు తెచ్చిందని అడిషినల్ సిపి గారు పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత వచ్చే రిటైర్మెంట్ సొమ్ము విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అధిక వడ్డీల ఆశతో మోసపోకుండా ప్రభుత్వ సంస్థలలోనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. శ్రీ బి. ఆనంద్, అడిషనల్ డీసీపీ (ఖైరతాబాద్ జోన్): రిటైర్మెంట్ అనేది ముగింపు కాదని, 60 ఏళ్ల వయసులో ఖఫీజ ని ప్రారంభించి సాధించిన కల్నల్ సాండర్స్ ఉదాహరణను గుర్తుచేస్తూ, తమ ఆసక్తి గల రంగాలలో ముందుకు సాగాలని, ఆరోగ్యానికి మరియు కుటుంబ బంధాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తోటి ఉద్యోగులను కోరారు. శ్రీమతి కె. వెంకటలక్ష్మి, డీసీపీ (అడ్మినిస్ట్రే షన్): కష్టకాలంలో 42 ఏళ్లకు పైగా సుదీర్ఘ కాలం శ్రమించిన నాటి తరం అధికారుల వల్లే నేడు పోలీసింగ్ సులువైందని, అధికారుల వెనుక నిలబడిన కుటుంబ సభ్యుల త్యాగాలకు ఈ రిటైర్మెంట్ ఒక గుర్తింపు అని పేర్కొంటూ, వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపిఎస్ (అడిషనల్ సిపి - లా అండ్ ఆర్డర్): పోలీస్ ఉద్యోగ ఒత్తిడిని తట్టుకుని అధికారులు ఇంత ఫిట్‌గా ఉన్నారంటే కుటుంబ సభ్యుల సపోర్టే కారణమ న్నారు. “వన్స్ ఏ పోలీస్ మ్యాన్, ఆల్వేస్ ఏ పోలీస్ మ్యాన్” అంటూ ఈ లెగసీని గౌరవించాలని, యూనిఫామ్ పరిమితులను పక్కనపెట్టి ఇకపై కుటుంబంతో సంతోషంగా గడపాలని విజ్ఞప్తి చేశారు.

సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరపున అధికారులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో శ్రీ బి. ఆనంద్ (అడిషనల్ డిసిపి, ఖైరతాబాద్ జోన్), శ్రీ జి. వెంకటేశ్వర రెడ్డి (ఎసిపి, సిసిఎస్ డిడి), శ్రీ పి. శివ భాస్కర్ (ఎసిపి, ఎస్.బి) లతో పాటు, ఒక సూపరింటెండెంట్, 12 మంది ఎస్.ఐ లు, 18 మంది ఎ.ఎస్.ఐ/ఆర్.ఎస్.ఐ లు, 5 హెడ్ కానిస్టేబుళ్లు, 2 పిసిలు, మరియు ఇద్దరు ఎల్.జి.ఇ లు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. విధి నిర్వహణ ముగించుకున్న అధికారులను సగర్వంగా వారి నివాసాల వద్ద దింపడానికి ప్రత్యేకంగా ప్రభుత్వ వాహనాలను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో శ్రీ యాదగిరి (AAO), అలాగే పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు సిటీ పోలీస్ కో-ఆప్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (హైదరాబాద్) కార్యదర్శి అయిన శ్రీ నల్ల శంకర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ ఎండీ ఆసిఫ్ ఖాన్ (ఉపాధ్యక్షుడు), శ్రీ జి.ఎం.ఎస్. విక్టర్ (కోశాధికారి), శ్రీ సి. నవీన్ (జాయింట్ సెక్రటరీ), శ్రీ ఎం. కేశవ్, శ్రీమతి కె. రత్నకుమారి, శ్రీమతి ఎ.ఎస్.డి. శాంతి, శ్రీ డి. లక్ష్మణ్ కుమార్, శ్రీ పి. వినీత్, శ్రీ బి. అప్పల సూరి, మరియు డైరెక్టర్లు, కో-ఆప్టెడ్ సభ్యులు శ్రీ కె. శ్రీశైలం, కె. జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్ జూన్ 30 (వన్‌నేషన్): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కార్యాలయంలో బిఎల్‌ఓ, బిఎల్‌ఏ లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్ కార్యక్రమం అమలు విధానం, ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, అర్హులైన ప్రతి ఓటరికి సేవలు అందించే ప్రక్రియతో పాటు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బిఎల్‌ఓ, బిఎల్‌ఏ లతో కాలనీల్లో ఇంటింటికీ పర్యటిస్తూ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులను నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే సర్ కార్యక్రమ ఉద్దేశ్యం, ఓటరు జాబితా ప్రాముఖ్యత, ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో సరైన వివరాలతో ఉండాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి ఇంటికి చేరుకుని అవగాహన కల్పిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సుస్మా , తరుణ్, ధన్‌సింగ్ నాయక్, అంజన్ కుమార్, రవీందర్ రావు, నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# జోరుగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ



మల్కాజిగిరి, జూన్ 30 (వన్‌నేషన్): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమై జోరుగా సాగుతోందని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఎన్యూమరేటర్లు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ హనుమాన్ పేట లోని సీనియర్ సిటిజన్ ఏ. వీ స్వామి నివాసం వద్ద ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం జరిగింది. ప్రజలు అందించే ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తిగా నింపి ఒక ప్రతిని బీఎల్‌ఓలకు తిరిగి అందజేయాలని, మరో ప్రతిని తమ వద్ద భద్రపరుచుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో సహకరించాలని కోరారు. అలాగే, జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామని సంచిత్ గంగ్వార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటరు నమోదు పై విస్తృత ప్రచారం



మల్కాజిగిరి, జూన్ 30 (వన్‌నేషన్): వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మంగళవారం 184, 185, 189 బూత్‌లను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఓటరు నమోదు ఫార్మ్ విత్తరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లు, ఓటర్లతో మాట్లాడిన ఆమె ఓటరు నమోదు దరఖాస్తులు సక్రమంగా ఎలా నింపాలి, అవసరమైన వివరాలు ఏవిధంగా నమోదు చేయాలనే అంశాలను వారికి వివరించారు. అలాగే బూత్‌లలో కొనసాగుతున్న పనులను పరిశీలించి, ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో పార్కు స్థలంపై హైడ్రా కన్నెర్ర...

### ఆక్రమణకు చెక్ పెట్టిన అధికారులు...




బోడుప్పల్ /జూన్ 30/వన్ నేషన్ : నగరంలోని బోడుప్పల్ సర్కి ల్ పరిధిలో ఉన్న టెలిఫోన్ కాలనీలో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసేందుకు జరిగిన ప్రయత్నా న్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు అడ్డుకున్నారు. కాలనీ వాసుల సకాలంలో స్పందించి ఫిర్యాదు చేయడం తో, విలువైన ప్రభుత్వ స్థలం రక్షించబడింది. టెలిఫోన్ కాలనీలోని సర్వే నంబర్లు 78, 79 పరిధిలో 1166 చదరపు గజాల స్థలాన్ని పార్కు అవసరాల కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ స్థలా న్ని అక్రమంగా ఆక్రమించుకు నేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించిన స్థానికులు, వెంటనే ఈ విషయాన్ని హైడ్రా అధికా రుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదుపై స్పందిం చిన హైడ్రా అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అది పార్కు స్థలం గా నిర్ధారించుకున్న అధికారు లు, వెంటనే ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేసి తమ ఆధీనంలోకి తీసుకున్నా రు. అంతేకాకుండా, ఆ ప్రాంతంలో “ఈ భూమి పార్కు స్థలం.. ఇది హైడ్రా పరిరక్షణ లో ఉంది” అని రాసి ఉన్న హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమై న చర్యలు తప్పవని అధికా రులు స్పష్టం చేశారు. నగరం లోని బహిరంగ ప్రదేశాలను , పార్కులను కాపాడటమే త మ లక్ష్యమని, ఇందుకోసం నిరంతరం పర్యవేక్షణ కొనసా గిస్తామని అధికారులు తెలిపారు. తమ కాలనీలో ఎంతో కాలం గా ఎదురుచూస్తున్న పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడినందుకు స్థానిక నివా సితులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సకా లంలో అధికారులు స్పందించడం వల్ల పార్కు స్థలం సురక్షి తంగా ఉందని కాలనీ వాసు లు హర్షం వ్యక్తం చేశారు.

# కార్యదర్శి సోమిరెడ్డిని సన్మానిస్తున్న లోకాయుక్తా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి



హైదరాబాద్, జూన్ 30 (వన్‌నేషన్): లోకాయుక్తాలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఉప లోకాయుక్తా కార్యదర్శి ఏ. సోమిరెడ్డికి బషీర్‌బాగ్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. లోకాయుక్తా జస్టిస్ రాజా శేఖర్ రెడ్డి సోమిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జస్టిస్ మాట్లాడుతూ, సోమిరెడ్డి అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వహించి లోకాయుక్తాకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ ఉద్యోగానికే పరిమితమని, ఆయన అనుభవం సమాజానికి ఎప్పటికీ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కూడా ఎలాంటి అవసరం వచ్చినా లోకాయుక్తా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోకాయుక్తా అధికారులు, సిబ్బంది, సోమిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ వేడుకలు

## - ఆర్టీసీలో డ్రైవర్ గా విశిష్ట సేవలందించిన శ్రీనివాస్ - సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి



**ఎల్బీనగర్, జూన్ 30/ వన్ నేషన్ :** నాగోల్ డివిజన్ జైపూర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ ఆర్టీసీలో డ్రైవర్గా సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి మంగళవారం నాడు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి రమేష్, పగిడిమర్రి శంకర్, గుమ్మడి వెంకటరెడ్డి, మణికొండ వెంకటరమణ, సాయి కుమార్, గుత్తా భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ నూతన అసోసియేష న్ సభ్యుల ప్రమాణ స్వీకారం

## ఘనంగా సన్మానించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంక ర్ రెడ్డి...



**మేడిపల్లి / జూన్ 30 /,వన్ నేషన్ :** మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాల నీ నూతన అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ మేరకు మంగళ వారం జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనం గా సన్మానించారు. ఈ సంద ర్భం శ్రీగా కాలనీ నూతన కార్య వర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షు డిగా ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి, కోశాధి కారిగా నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఇబ్రహీం, ఉపా ధ్యక్షులుగా సరస్వతి, భాస్క ర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిరంజీవి, భానుప్రకాష్, ప్రదీ ప్, మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మి, సలహాదారులుగా కళావతి, రాజేశ్వరి, లలిత, భారతి, గౌరవ అధ్యక్షులుగా సుదర్శన్ రెడ్డి, సునీల్, హరిందర్ యాదవ్, యాదగిరి ఎన్నికయ్యారు. నాడు ఎన్నికై న సభ్యులను అభినందిస్తూ, కాలనీ అభివృద్ధిలో అసోసి యేషన్ కీలక పాత్ర పోషించా లని దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మాజీ ఎంపీపీ మంద సంజీవరెడ్డి...



**బోడుప్పల్ /జూన్ 30/వన్ నేషన్ :** ఓటరు నమోదు కార్యక్రమం (SIR)లో భాగంగా మంగళ వారం బోడుప్పల్ బూత్ నంబర్ 421 పరిధిలో సూపర్వైజర్ చంద్రకళ, బీఎల్ఓ (BLO) శేఖర్ పర్యటించారు. ఈ సందర్భం గా వారు మాజీ ఎంపీపీ మంద సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి, ఓటరు నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మీసాల కృష్ణ, కటం రాజిరెడ్డి, శ్రీహరి, విజయ్, శ్రీకాంత్, బీఎల్ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులై న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియలో బీఎల్ఓలకు ప్రజలందరూ పూర్తి సహకారం అందించాల ని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు సూచించారు.

# రాజ్యాంగం మనకు ఇచ్చిన అమూల్యమైన హక్కు ఓటు

## మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి...



**బోడుప్పల్ /జూన్ 30/ వన్ నేషన్:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొ రేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఓటరు ప్రత్యేక సంక్షిప్త సవరణప్రక్రియ చురు గ్గా కొనసాగుతోంది. ఈ క్రమం లో భాగంగా భీమ్ రెడ్డి నగర్ కాలనీలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని, స్థానిక ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం మనకు ప్రసాదించి న అత్యంత అమూల్యమైన హక్కు 'ఓటు' అని, ప్రజాస్వా మ్య వ్యవస్థలో ఇది అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితా లో తన పేరును నమోదు చేసుకోవాల ని ఆమె సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఎటువంటి ఆలస్యం లేకుండా తమ ఓటును నమోదు చేసు కోవాలని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ఎప్పటిక ప్పుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించు కోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. ఓట రు జాబితాలో పేర్లు, చిరునా మాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నా, మార్పులు చేర్పులు అవసర మైనా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని ఆమె సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు రాకేష్, శివ శంకర్, వీరస్వా మి, కుమార్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి చెరువు పునరుద్ధరణ పనులకు భూమిపూజ

## పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...



**హైదరాబాద్ /జూన్ 30 /వన్ నేషన్ :** చర్లపల్లి చెరువును అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన పున రుద్ధరణ పనులకు మంగళ వారం ఘనంగా భూమిపూజ జరిగింది. తెలంగాణ కారాగా ర ఉ సంస్కరణ సేవల శాఖ, హైడ్రా మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్ ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ కారాగార శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడు తూ, చర్లపల్లి చెరువు అభివృ




ద్ధి ప్రాజెక్టు పర్యావరణ పరిరక్ష ణలో కీలక పాత్ర పోషిస్తుంద ని పేర్కొన్నా రు. ఈ పునరుద్ధ రణ పనుల వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు, జీవ వైవిధ్యం మెరుగుపడుతుంద ని, స్థానిక ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణం అందుబా టులోకి వస్తుందని ఆయన వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు సమన్వ యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నగర అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో కారాగార శాఖ అధికారులు, హైడ్రా , ఐఓసీఎల్ ప్రతినిధు లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సర్‌ని అడ్డం పెట్టుకుని తెలంగాణలో గెలవలేరు

(1వ పేజీ తరువాయి)

115 రూపాయలు చేసిన దోపిడీ గురించి మాట్లాడితే బాగుండేది. మహిళలకు వెన్నుపోటు పొడిచిన మీరు సిలిండర్ 400 రూపాయల నుండి 1200 ఎందుకు చేసిరో చెప్తే బాగుండేది . సబ్కా వికాసం చెప్పే మీరు మధ్యప్రదేశ్లో ఉత్తరప్రదేశ్లో వేలాది ప్రభుత్వ స్కూల్ ఎందుకు మూస్తున్నారో, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నారు, ప్రతి ఇంటికి 15 లక్షల రూపాయలు పంచుతామన్నారు.

తెలంగాణలో ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు, ఎందుకు ప్రశ్నిస్తున్నారు ఇంద్రమ్మ ఇల్లు ఇస్తున్నందుకా, రైతు భరోసా ఇస్తున్నందుకా, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, గ్యాస్ సిలిండర్లు ఇచ్చి,ఆర్టీసీ లాభాలు చేకూర్చినందుకా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంచినందుకా, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇస్తున్నందుకా, గొప్పవాడు తినే సన్నబియ్యం పేదలకు సన్నబియ్యం ఇచ్చి ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇచ్చినందుకా, తెలంగాణ అభివృద్ధిలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నందుకా, మూసీ నది ప్రక్షాళన చేస్తున్నందుకా,నగరంలో చెరువులు కాపాడుతున్నందుకా, మీరు మూసేస్తున్న పేదల స్కూలు ఇక్కడ రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ చేసి ప్రపంచ స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకా, యువత డ్రగ్స్ జోలికి పోకుండా ఆటల వైపు ఉండాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడుతున్నందుకా, కాంగ్రెస్ పార్టీ స్థాపించిన పబ్లిక్ సెక్టార్లలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఎత్తేసే విధంగా బీజేపీ పబ్లిక్ సెక్టర్ కంపెనీలన్నిటిని ప్రైవేటుకి దారదత్వం చేస్తూ రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రని పసిగట్టి యువతని స్కిల్స్ వైపు నడిపించి స్కిల్ యూనివర్సిటీ పెడుతున్నందుకా , దేనికి విమర్శిస్తున్నారు నితిన్ నవీన్ గారు చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ముందు నిధి నవీన్ గారు బిజెపి నాయకత్వం శ్రీ రాముడికి చేసిన మోసం పైన మాట్లాడాలి.

1989 లో శిలానాస్ కి వీ హెచ్ పి బజరంగ్ దళ్ RS 1400 కోట్లు వసూలు చేసినారు . తర్వాత రాములవారి గుడికి ఆరు సుమారు RS.6000 కోట్ల వరకు వసూలు చేసినారు. ఓటు దొంగతనం,ఈవీఎంల దొంగతనం,మీనాక్షి నటరాజన్ సీట్ దొంగతనం,టిఎంసి శివసేన పార్టీల దొంగతనం, ఇప్పుడు రాముల వారి చెందిన ఆభరణాలు ఉండి దొంగతనం చేస్తున్న బీజేపీ వాళ్లు తెలంగాణ కొచ్చి మాట్లాడే అర్హత లేదు అని చెప్పి జగదీష్ హెచ్చరించినారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**